# చలివేంద్రాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 12, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10



# ఫ్యూచర్ లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతాడంట

## సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ సెటైర్లు

## మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చట్టసభల్లోకి అడుగుపెట్టే సమయం ఆసన్నమైంది



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ చైర్మన్, కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం ప్రమిద కన్వెన్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ విచ్చేసి నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,యువనాయకులు మంచిరెడ్డి

# నార్సింగి సర్కిల్ లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిసిఎంసి అధికారులు ఉక్కు పాదం



- రోడ్డుకు ఇరువైపుల వందల సంఖ్యలో ఫుట్ పాత్ ఆక్రమణలు గుర్తింపు
- భారీ పోలీసు బందోబస్తు మధ్య 383 బోర్డులు, 306 ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేత
- ఫుట్ పాత్ లు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవు
- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) ఫుట్ పాత్ లు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని జిసిఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ నార్సింగి సర్కిల్ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 6 గంటల నుంచే మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. సుమారు 10 కిలోమీటర్ల మేర రోడ్లపై ఫుట్ పాత్ లపై ఉన్న ఆక్రమణలను 16 జేసీబీ యంత్రాల సహాయంతో తొలగిస్తున్నారు. ఫుట్ పాత్ ఆక్రమించి అక్రమంగా నిర్మించిన

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

**-శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ గాంధీ**

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,



# గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు

-1.10 కేజీల ఎండు గంజాయి...

ఒక సెల్ ఫోన్ స్వాధీనం



# మహిళా విద్య, సామాజిక సమానత్వం కొరకు పోరాడిన నాయకుడు జ్యోతిరావు పూలే

- శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస పార్టీ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి
- శంషాబాద్ లో ఘనంగా బాపు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు
- పాల్గొన్న శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** మహిళా విద్య, సామాజిక సమానత్వం కొరకు పోరాడిన నాయకుడు బాపు జ్యోతిరావు పూలే అని శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని శంషాబాద్ బస్టాండ్ వద్ద శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బాపు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గర్వించే ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి కాదు రాబోయే తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు ప్రజాహితం కోసం అంకితభావంతో పనిచేయడం అంటే ఏమిటో జ్యోతిరావు పూలే గారి జీవితం స్పష్టంగా చూపిస్తుంది అన్నారు. మహిళా విద్యా దళితుల అభ్యున్నతి సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పూలే చూపిన మార్గంలో నడిస్తేనే సమానత్వం న్యాయం సాధ్యమవుతుందని యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొనమొల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్, జయసింహా, శ్రీనివాస్, రాఘవేందర్, రమేష్, పరంధాములు, మురళి గౌడ్,గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పికెట్ లక్ష్మీనగర్ ప్రాంతంలో సామాజిక సేవాభావంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ప్రారంభించారు. స్థానిక యువకుడు గిరిధర్ తన స్నేహితులతో కలిసి వేసవి వేడి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా గత 15 సంవత్సరాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులు, ప్రయాణీకులకు చల్లని తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. ఆ సేవా కార్యక్రమాలకు ప్రేరణగా తీసుకుని గిరిధర్ తన స్నేహితులతో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. సామాజిక బాధ్యతతో ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# కార్మికవర్గ ఐక్యతతోనే పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలం

- ఏప్రిల్ 15 వరకు జరిగే సామాజిక ఉద్యమ సంఘీభావ క్యాంపెన్ ను విజయవంతం చేయండి
-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికవర్గ ఐక్యత ద్వారనే త్రిప్పి కొట్టగలమని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి అధ్యక్షతన రాజేంద్రనగర్ లోని శివరాంపల్లి లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి సామాజిక సంఘీభావ నిధి కార్యక్రమాన్ని నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికవర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్స్ వల్ల 10 గంటలు పని చేయించుకునే పరిస్థితులు, శ్రమ దోపిడి, వెట్టిచాకిరీ, పెట్టుబడి దారి వ్యవస్థ కు అనుకూలంగా ఏర్పడిన నేపథ్యంలో పోరాటాలకు సిద్ధమావ్వాలని యువ కార్మికులు, యువ నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరముందని చెప్పారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమ సంఘీభావ పిలిపులో భాగంగా వారు స్వయంగా కార్మికుల నుండి విరాళాలలు సేకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రేఖ్యా నాయక్, పిట్టల శ్రీనివాస్, కుక్కల శంకర్, బుగ్గయ్య, ఆకుల యాదయ్య, విజయ్ కుమార్, తిరుపతి, బాలు నాయక్, అరవింద్ చెన్నకేశవులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రవణ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** మహాత్మా జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బోడ శ్రవణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ మండల కార్యాలయాల వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర హరికృష్ణ, గ్యార నరేష్, పల్లపు కుమార్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** సామాజిక సంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను బోయిన్‌పల్లి అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ రిటైల్ మార్కెటింగ్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, డివిజన్ సెక్రటరీ హరినాథ్, కర్రే జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, లలిత, దేవి, సునంద, దుర్గా, పిట్ల రాజు, కుమ్మరి బాలరాజ్, మక్కాల సత్యనారాయణ, బుర్రి యాదగిరి, దేవేందర్, గణేష్, నాగేష్, అశోక్, కోమటి బాలరాజ్, మక్కాల మహేష్, మోహన్, బిక్షపతి, అరుణ్, శ్రీనివాస్ గౌడ్, సంపత్, లింగం, ఐలేష్, పోచయ్య, మట్టి శ్రీనివాస్, ఖదీర్ భాయ్, రాజు గౌడ్, శేఖర్ యాదవ్, ఉదయ్ తదితరులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 11. (ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే మూఢనమ్మకాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. చదువు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ మహిళలు కూడా చదువుకోవాలని ప్రోత్సహించిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జ్యోతిరావు పూలే దంపతులు సమాజ అభ్యున్నతి కోసం చేసిన కృషి అపారమని, వారి ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్త ఓం ప్రకాష్, నాయకులు బల్వంత్ రెడ్డి, సదానంద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో ఎస్ఐ నవీన్‌కు రెండు పతకాలు

**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్--2025--2026లో మారేడుపల్లి ఎస్ఐ నవీన్ తన ప్రతిభను చాటుకుని జాతీయ స్థాయిలో రెండు పతకాలను కైవసం చేసుకున్నారు. మహారాష్ట్రరాష్ట్రంలోని నాగపూర్ లో మార్చి 29 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహించిన ఈ పోటీల్లో ఆయన విశిష్ట ప్రదర్శన కనబరిచారు. పోటీలలో మెడికో--లీగల్ ఓరల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించగా, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన ఎస్ఐ నవీన్‌ను బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ, వృత్తి పట్ల ఎస్ఐ నవీన్ చూపిస్తున్న అంకితభావం, నైపుణ్యం పోలీస్ శాఖకే గర్వకారణమని కొనియాడారు. కఠినమైన పోటీ ఉండే డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించడం సాధారణ విషయం కాదని, ఇలాంటి విజయాలు తోటి సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని ఎస్ఐ నవీన్‌కు అభినందనలు తెలిపారు.



## ఘనంగా కర్కనాగరాజు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఐ ఎన్ టి సి కూకట్ పల్లి అధ్యక్షుడు కర్క నాగరాజు జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ హాజరయ్యారు. నాగరాజుకు పూలమాల వేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రమేష్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కర్కే పెంటయ్య, లక్ష్మయ్య, తూము వేణు, ప్రతాప్ రెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, శివ చౌదరి, ఇజాజ్, అస్లాం, గోపాల్ చౌదరి, బాలరాజు, అక్బర్, శేఖర్, శివా, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి "పూలే"

### - దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్

### - అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**చేవెళ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మహాత్మా జ్యోతిరావు పూలే నిలిచారని దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా శనివారం చేవెళ్లలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.. సమాజంలో కుల వివక్ష, అసమానతల నిర్మూలనకు పూలే చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రముఖ సంఘసంస్కర్తలలో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహనీయుల ఆశయాలు నేటి తరంతోపాటు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, యువత వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు కడమంచి ఆనంద్, అంబేద్కర్ సంఘం సభ్యులు సున్నపు రమేష్, రవీందర్, సామెల్, షరీఫ్, ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్ మేడిపల్లి లో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు

### - హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్. వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి



**ఉప్పల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి లోని అమరవీరుల స్థూపం దగ్గర ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా పంగ ప్రణయ్ ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జలెందర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చి యాదవ్, బండారి రవీందర్,అనంత్ రెడ్డి,మనిరాం నాయక్,పాశం రాజు యాదవ్,పవన్ గౌడ్, నాగరాజు, సింగం లక్ష్మణ్,పంగ రాజు,తవిటి ప్రశాంత్ దయానంద్ వెంకటేష్ గౌడ్, సుధాకర్ డాక్టర్ శ్రీనివాస్,విజయ్, సత్యం, శ్రీనివాస్ యేసురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఏఎల్ ఓబీసీ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు

**బాలానగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం, మహిళా విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని హెచ్ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ కొనియాడారు. శనివారం హెచ్ఏఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు:**
సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ హాజరుకాగా, గౌరవ అతిథులుగా హైదరాబాద్ అవినిక్స్ ఈడీ రామ్మోహన్ రావు, సిఓపి చీఫ్ మురళీకృష్ణ, లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు విచ్చేశారు. వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

**మహిళా సాధికారతకు పూలే స్ఫూర్తి:**
ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు ఎందరో మహనీయుల పోరాట ఫలితమని గుర్తుచేశారు. "దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుంది. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం," అని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి ఓబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి:**
కార్యక్రమంలో ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ మాట్లాడుతూ..



ఓబీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలి, ఎన్సీఎల్ సర్టిఫికేట్ పొందడానికి వార్షిక ఆదాయ పరిమితిని రూ. 15 లక్షలకు పెంచాలి, ఓబీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఓబీసీ అభ్యర్థులకు వయో పరిమితిని 5 ఏళ్లకు సడలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వెంకటాద్రి, ఆర్. వెంగళ్ రావు, కర్కనాగరాజ్, జీవన్, శ్రీనివాస్ బాబు, విజయ్ ప్రసాద్‌తో పాటు ఓబీసీ ఆఫీస్ బేరర్లు మధు సూధన్, చలం, కేవీ రవికుమార్, చంద్రశేఖర్, భూపాల్, భాగ్య లక్ష్మి, సాయికుమార్ గౌలికర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమానత్వానికి జ్యోతిగా నిలిచిన మహాత్మా పూలే ఆశయాలు

### - తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఘన నివాళులు



**బాలానగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాలు, మహిళల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కూకట్ పల్లి కన్వీనర్ సబియా పేర్కొన్నారు. శనివారం మహాత్మా ఫూలే జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంతి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్‌లో ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబియా మాట్లాడుతూ, విద్యనే సమానత్వానికి అత్యంత శక్తివంతమైన ఆయుధంగా భావించిన ఫూలే, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించేందుకు అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, బాలికల పాఠశాలలను స్థాపించి, సమాజంలో ఉన్న వివక్షలను సవాల్ చేసిన తొలి సంస్కర్తలలో ఆయన ఒకరని కొనియాడారు. అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడిగా, సామాజిక న్యాయం సాధనలో మార్గదర్శకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య లేకపోతే విముక్తి లేదనే ఫూలే ఆలోచన నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సబియా అన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా ఫూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఇకపోతే, ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు కూడా సమాజంలో అణగారిన వర్గాలకు సేవలు అందిస్తూ ఫూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రజా ఆరోగ్యం, మహిళల సంక్షేమం, బాలల సంరక్షణ వంటి రంగాల్లో తమ సేవలు మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహాత్మా ఫూలే చూపిన దారిలోనే నడుస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధన కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, మారుత, సోమలత, సంగీత, ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొని ఫూలేకు ఘన నివాళులర్పించారు.

# అనగారిన వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను, వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జ్యోతి రావు పూలే



### - టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** అనగారణ వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను వారి హక్కుల కోసం పోరాడిన ఏకైక వ్యక్తి జ్యోతిరావు పూలే అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తా లో నిర్వహించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిధిగా హాజరై ఫూలే చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు జ్యోతిరావు ఫూలే అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్య, సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం నేటికి ఆదర్శమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో ఫూలే సిద్ధాంతాలను బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా బిసి రిజర్వేషన్లు అమలు చేస్తు నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణ, బి సి నాయకులు చిలుక ప్రకాష్, నారాయణ, సూర్య నారాయణ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్ లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిసిఎంసి అధికారులు ఉక్కుపాదం

- రోడ్డుకు ఇరువైపుల వందల సంఖ్యలో ఫుట్ పాత్ ఆక్రమణలు గుర్తింపు
- భారీ పోలీసు బందోబస్తు మధ్య 383 బోర్డులు, 306 ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేత
- ఫుట్ పాత్ లు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవు
- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** ఫుట్ పాత్ లు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని జిసిఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ నార్సింగి సర్కిల్ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 6 గంటల నుంచే మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. సుమారు 10 కిలోమీటర్ల మేర రోడ్లపై ఫుట్ పాత్ లపై ఉన్న ఆక్రమణలను 16 జేసీబీ యంత్రాల సహాయంతో తొలగిస్తున్నారు. ఫుట్ పాత్ ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య మున్సిపల్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి జెసిబిలతో తొలగించారు. లాంకో హిల్స్ జి సర్కిల్ నుంచి ఓయూ కాలనీ వరకు, ఫ్రెండ్స్ కాలనీ నుంచి నార్సింగి వైపునకు వెళ్లే రహదారిలో అలనాటి హోటల్ వరకు, ప్రేరణ ఆసుపత్రి మీదుగా గౌతమ్ మోడల్ స్కూల్, గోల్డెన్ టెంపుల్ సెక్రటేరియట్ కాలనీ లో ఉన్న ఆక్రమణలు, ప్రతిభస్కూల్ నుంచి నెక్నం పూర్ చింతచెట్టు సర్కిల్ వరకు, యోగా సర్కిల్ నుంచి అల్కాపూర్ రోడ్ నెంబర్ 30 వరకు రహదారులపై ఉన్న ఆక్రమణలతో పాటు ఫుట్ పాత్రపై ఏర్పాటు చేసుకున్న వీధి వ్యాపారాలను మున్సిపల్ సిబ్బంది జెసిబిలతో తొలగిస్తున్నారు. మణికొండ ప్రాంతంలో భారీ ఎత్తున ఆక్రమణలు తొలగించడంతో మళ్లీ ఫుట్పాత్ల ఆక్రమించే నిర్మాణాలు చేపట్టాలంటే అని స్థానికులు భయపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలను తొలగించడాన్ని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్, జీసీఎంసీ అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు, నార్సింగి డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, ఏసీపీ మనోహర్, డీఈఈ శివ సాయి,వందల మంది సిబ్బంది పాల్గొన్నారు. రోడ్లను ఆక్రమించి ఫుట్పాత్లపై అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికారులు తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర

- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్
- విద్య వ్యవస్థ ను బ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ పవన్ కళ్యాణ్




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర చేస్తుందని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా శాఖ ఆధర్యంలో శనివారం శంషాబాద్ జిల్లా కన్వీనర్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని,దీనిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్ర హించినప్పుడు,ప్రభుత్వం ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు పదే పదే కోరినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయని కారణంగానే విద్యార్థుల దగ్గరనుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని,ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టిందని అన్నారు. ఇది రీయింబర్స్ మెంట్ పథకాన్ని బొంద పెట్టడంలో భాగమే అని అన్నారు. ఈ స్కీమ్ ద్వారా లక్షల మంది పేద వర్గాల పిల్లలు ఇంజనీరింగ్,మెడిసిన్,ఫార్మసీ, లా లాంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి యేటా 14 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని,కోర్సుల్లో ప్రవేశం పొందేటప్పుడే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న హామీ మేరకే విద్యార్థులు అడ్మిషన్ పొందుతారని,హామీ మేరకు ప్రవేశం పొందాక ఫీజు చెల్లించకుండా, 10,000 కోట్ల రూపాయల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను నయవంచనకు గురిచేస్తుందన్నారు. విద్య పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగపడే మానవవనరుల సృష్టి కోసమేనని, ఇది ఏ మాత్రం ఉచిత పథకం కాదని,ఈ విషయాన్ని ప్రభుత్వం,సమాజం అర్థం చేసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పేద విద్యార్థులకు విద్యాప్రదాయినిగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ఈ పథకాన్ని మా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,మేము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడమే కాకుండా ఇంకా గొప్పగా అమలుచేస్తామని హామీ ఇచ్చారని,తీర అధికారం లోకి వచ్చాక స్వయంగా తానే విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు కుట్రలు చేస్తున్నారన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేదని,నీ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గర పడ్డాయని,నీ ప్రభుత్వ మెడలు వంచైనా సరే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ నగర జాయింట్ సెక్రటరీ శ్యామ్, భరత్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే"కు జోహార్లు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** సామాజిక అసమానతలను ఛేదించిన దార్శనికుడు..! కులవివక్ష కు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి..! "మహాత్మా జ్యోతిరావు పూలే" జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూవారికి ఘన నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ ప్రకటించాడు. సమసమాజ స్థాపన కోసం నిరంతరం తపిస్తూ కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింప జేసిన క్రాంతి జ్యోతి. వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ "జ్యోతిరావు పూలే"కు జోహార్లుకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ,కొక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగి శ్రీనివాస్ ,బాలకృష్ణ గౌడ్, బీరప్ప గడ్డ, బాలు, రాధాకృష్ణ చిన్న మొదలగువారు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 11.(ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బోయిన్పల్లిలో శనివారం జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బోయిన్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబు, బీసీ ప్రజా చైతన్య వేదిక సభ్యులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిరావు పూలే విశేషంగా కృషి చేశారని అన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. బాలికలు, మహిళల విద్యాభివృద్ధి కోసం అలాగే వితంతువుల అభ్యున్నతి కోసం పూలే అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. నేటి రాజకీయ నాయకులు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే బోయిన్పల్లిలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం తన వంతు సహకారం అందిస్తానని జంపన ప్రతాప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీను, కరణ్ సింగ్, దుర్గయ్య, ఓం ప్రకాష్ యాదవ్, యనమల శ్రీనివాస్, వరప్రసాద్, అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు

- 1.10 కేజీల ఎండు గంజాయి... ఒక సెల్ ఫోన్ స్వాధీనం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సనత్ నగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల రామాలయం సమీపంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడన్న పక్క సమాచారం మేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 1.10 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, మేడ్చల్ ఆదేశానుసరం, ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా పాతలోత్ దుర్గా ప్రసాద్(24) వద్ద ఉన్న బ్యాగుని సోదా చేయగా అందులో 1.10 కేజీ ల ఎండు గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అతని వివరాలు అడుగగా! అతని పేరు పాతలోత్ దుర్గా ప్రసాద్, తండ్రి రాములు, రామకృష్ణ నగర్, అస్బెస్టాస్ కాలనీ నివాసం ఉంటున్నానని తెలిపాడు. అతను ఈ గంజాయి ని మహారాష్ట్ర లోని పర్లీలో ఒక గుర్తుతె లియని వ్యక్తి వద్ద రూ. 25,000 లకు విక్రయించానని, దానిని ఇక్కడ అవసరం ఉన్నవారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతానని తెలిపినాడు. అతని వద్ద లభించిన గంజాయిని, మొబైల్ ఫోన్ ను స్వాధీనపరచుకొని, కేసును నమోదు చేసి, రిమాండుకు తరలించారు.



# ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీవరేజ్ అవుట్లెట్ ఏర్పాటు చేయాలి

**- సీవరేజ్ లైన్లపై అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి**

**- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**



**ఉప్పల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ చిలుక నగర్ గుట్టపై నుండి బొడ్రాయి ప్రాంతం నుండి వచ్చే సీవరేజ్ వాటర్ కి అవుట్లెట్ లేక సీవరేజ్ వాటర్ మరియు, వర్షపు నీరు ఎస్ డబ్ల్యూ డి పైప్ లైన్ వాటర్ ఔట్లెట్ లేక చుట్టుపక్కల ప్రాంతాలలో రోడ్లపై నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి గత వారం వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ను కలవడం జరిగింది. పంకజ స్వయంగా వచ్చి పర్యవేక్షించి నూతన పైప్ లైన్ కు అన్ని చర్యలు చేపడతానని తెలిపారు. కానీ అనివార్య కారణాలవల్ల వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ ను డీజీఎం సుప్రియ మేనేజర్ కిష్టయ్య లను డ్రైనేజ్ ఓవర్లో ప్రాంతాలను సందర్శించి సుదీర్ఘమైన రిపోర్టు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది దానికి స్పందనగా శనివారం వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జి యం సంతోష్ వారి సిబ్బంది, మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ వాసులతో కలిసి మల్లికార్జున్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాలు డ్రైనేజీ వాటర్ తో నిండిన ప్రాంతాలను సందర్శించడం జరిగింది మాజీ కార్పొరేటర్ బన్నాల గీత వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులతో డ్రైనేజ్ వాటర్ అవుట్ కు సంబంధించిన అన్ని ప్రాంతాలను వారికి చూపియడం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రంక్ లైన్ ఏర్పాటు చేసే విషయంపై చర్చించి రోడ్ల పైన ఉన్న డ్రైనేజ్ వాటర్ ఇరిగేషన్ నాళాలో కి వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ట్రంక్ లైన్ పై కబ్జాలు చేసి నిర్మాణాలను వెంటనే తొలగించి ట్రంక్ లైన్లో నుంచి డ్రైనేజ్ వాటర్ సాఫీగా వెళ్లిపోయే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, ఎండి మౌలాలి, శ్యామ్, భరత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బస్తీ వాసులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రామంతాపూర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఓబీసీ డివిజన్ మోర్చా నాయకులు వేముల తిరుపతయ్య ఆధ్వర్యంలో రామంతాపూర్ మినీ ట్యాంక్ వద్ద ఉన్న "జ్యోతిరావు పూలే" విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతిరావు పూలే బీసీల కు వెనుకబడిన కులాలకు, అంటరానితనం రూపుమాపేందుకు మహిళలకు విద్యనందించి వారి అభ్యున్నతికి తోడ్పడిన వారు చేసిన గొప్ప సేవలు స్మరించుకోవడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొని నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్, దేవసాని బాలచందర్, గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, ముత్తినేని జగదీష్, వల్లపు జగన్ యాదవ్, కొంపల్లి ఉపేందర్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి, కల్మ కళ్ళ లింగం, శగా రవి , సంకురి కుమారస్వామి, రావుల బీరప్ప, ఉల్లిగొశీడ నారాయణ దాస్, దర్శనాల సుధాకర్, ఉపేందర్ యాదవ్, దయాకర్ రెడ్డి, తాళ్ల మంగ, స్వర్ణ షిండే, లావణ్య, బండి పద్మ, కీర్తి, కొండేరు శ్రావంతి, చెల్లోజి ఎల్లా చారి, చింతకింది ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రఘుపతి గౌడ్, పలుగుల అంజయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్, సురేష్ శర్మ , మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయక్, పడితి నాయక్, హరిబాబు, రాంబ్రహ్మం, ప్రభు లింగం, వెంపటి రామ్ రాజ్, తమ్మలి రవి, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్, పటేల్ కుంట పార్క్ ఎదురుగా గల భారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక విప్లవకారుడని, ఆయన జయంతిని జరుపుకోవడం చాలా మంచి పరిణామమని, అప్పట్లోనే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పునాది వేసిన మహనీయుడని, విద్య లేకపోతే సరైన జ్ఞానం, విజ్ఞానం ఉండదు అని నమ్మిన ఏకైక వ్యక్తి పూలే ని, అణగారిన వర్గాలకు, మహిళలకు విద్య అందనప్పుడు, వారు బానిసలుగానే మిగిలిపోతారని, 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని, ?మహిళా సాధికారత కొరకు ?తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, సమాజం ఎన్ని అవమానాలు చేసినా, రాళ్లు విసిరినా వెనకడుగు వేయకుండా స్త్రీ విద్య కోసం పోరాడారని, కుల వివక్షపై పోరాటం చేసేందుకు , ?కుల వ్యవస్థలోని అసమానతలను తొలగించడానికి సత్యశోధక సమాజ్ స్థాపించి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చేసిన ఈ పోరాటం వల్లనే సామాజిక న్యాయం అనే మాటకు ఒక అర్థం లభించిందని, మహాత్మా గాంధీ పూలే ని నిజమైన మహాత్మా అని కొనియాడారని, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కూడా పూలే ని తన గురువుగా భావించిన మహోన్నత వ్యక్తి పూలే ని, ?నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, విద్యలో సమానత్వం వెనుక జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే దంపతుల కృషి ఎంతో ఉందని, కుల, మత విభేదాలు లేకుండా అందరం కలిసిమెలిసి ఉండటం, విద్యావంతులుగా ఎదగడమే ఆయన మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామరాజు, కేశవులు, నర్సింగ్ యాదవ్, మని భూషణ్ నరసింహ చారి, కృష్ణంరాజు, సందీప్ గౌడ్, కమలాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బాలు యాదవ్, గోపాల్ రావు, ఆంజనేయులు యాదవ్, నర్సింగ్ రావు, రాయల్ రఘు, సురేష్, విష్ణువర్ధన్ రెడ్డి, చాంద్, రాజు, సాయి, వేణు , దినేష్, కళ్యాణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ నరసింహారాజు**





**బాలానగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** నేటి బాలలే రేపటి పౌరులు.. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు పిలుపునిచ్చారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం నేటి డిజిటల్ కాలంలో చాలా ముఖ్యమని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్లను క్లిక్ చేయటం, వ్యక్తిగత సమాచారాన్ని (పాస్వర్డ్లు, చిరునామా) సోషల్ మీడియాలో షేర్ చేస్తే వచ్చే ఉపద్రవాలు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలను బాలానగర్ సిఐ నర్సింహా రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పుడూ బలమైన, ప్రత్యేకమైన పాస్వర్డ్లను ఉపయోగించాలని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిల్లు, మెసేజ్లలోని అనుమానాస్పద లింక్లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఫోటోలు, వీడియోలు, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. ఆన్లైన్లో ఎవరైనా వేధించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ వినోద్ కుమార్, టీచర్స్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జనరల్ సెక్రెటరీ భానురి శివశంకర్ గౌడ్**

**- కంపెనీల్లో కార్మికుల సమస్యలపై ఆరా, హక్కులపై అవగాహన**



**చేవెళ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాల్లో తొలి ప్రాధాన్యత కల్పించడంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జనరల్ సెక్రెటరీ భానురి శివశంకర్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షులు ముక్కు రవి డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ భానూరి శివ శంకర్, ఏ–బ్లాక్ ప్రెసిడెంట్ ముక్కు రవి కుమార్ షాబాద్ మండలంలోని పలు కంపెనీలను సందర్శించి కార్మికుల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ అధికారులను కలిసి కార్మికుల నియామక విధానం, వేతనాలు, పని గంటలు, భద్రతా ప్రమాణాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టబద్ధ హక్కుల అమలుపై వివరాలు కోరారు. స్థానిక యువతకు తగిన అవకాశాలు కల్పించకుండా బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని సూచించారు. ప్రాంతీయ నిరుద్యోగ సమస్యను దృష్టిలో ఉంచుకుని స్థానికులకు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే కార్మికులకు అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ, వారికి చట్టపరమైన హక్కులు ఏమిటో వివరించారు. కనీస వేతనాలు, ఓవర్టైమ్ చెల్లింపులు, భద్రతా పరికరాల వినియోగం, ఆరోగ్య బీమా వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని కంపెనీ యాజమాన్యాలకు సూచించారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భానూరి శివ శంకర్ గౌడ్ తెలిపారు. కార్మికుల సంక్షేమమే పార్టీ లక్ష్యమని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ముక్కు రవి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతాడంట

## సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ సెటైర్లు

## మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చట్టసభల్లోకి అడుగుపెట్టే సమయం ఆసన్నమైంది





**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ చైర్మన్, కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం ప్రమిద కన్వెన్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ విచ్చేసి నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంచిరెడ్డి కిషన్ రెడ్డి పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని కేటీఆర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతానంటున్నాడని సెటైర్లు వేశారు, రైతులు యువత మహిళలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. మరో 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఆయన జోస్యం చెప్పారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతకు హామీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత హామీల సంగతి విస్మరించారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి)వంటి పట్టుదల, ప్రజా నిబద్ధత కలిగిన యువ నాయకులు చట్టసభల్లోకి అడుగుపెట్టాల్సిన సమయం ఆసన్నమైంది అని పేర్కొంటూ ఆయన నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉషార్ పల్లి లో కొత్త ఆర్టీసీ బస్సు ప్రారంభం

## - నగరానికి సులభంగా చేరుకునేందుకు ఆర్టీసీ సేవలు



**శామీర్ పేట్, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి)** ఉషార్ పల్లి నుంచి సికింద్రాబాద్ కు కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్ ను శనివారం ప్రారంభించారు. హాకింపేట్ బస్ డిపో ఆధ్వర్యంలో ఉషార్ పల్లి నుండీ సికింద్రాబాద్ వరకు ఏర్పాటు చేసిన సర్వీస్ నంబర్ 120 బస్సును జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, స్థానిక కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు ఉద్యోగ, విద్య, వైద్య అవసరాల కోసం సికింద్రాబాద్ కు సులభంగా చేరుకునే అవకాశం లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని,ఈ బస్సు సేవ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు దోసకాయల లత వెంకటేష్,పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి,రాజిగళ్ళ లత భూపాల్,మెరుపాటి గోవర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నేమురి విష్ణు గౌడ్,నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి,తుంకి వెంకటేశం,పెద్దిరెడ్డి వెంకటరెడ్డి,కొండల్ రెడ్డి,నాగిరెడ్డి పెంటారెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో మురుగు సమస్యకు పరిష్కారం



**చేవెళ్ల, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొన్న మురుగు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మల్కాపూర్‌కు వెళ్లే రహదారిపై మురుగునీరు రోడ్లపైకి రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ అతెల్లి మనిషా అనంత్ రెడ్డి చొరవ తీసుకొని పాడైన మురుగునీటి పైప్‌లైన్‌ను తొలగించి, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న సమస్య పూర్తిగా తొలగిపోగా కాలనీవాసులకు ఊరట లభించింది. సమస్య పరిష్కారంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగిరెడ్డి, కృష్ణా నాయక్, బీజేపీ నాయకులు వైభవ్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి,అభిశేఖర్ రెడ్డి గణేష్ జై సింహ చేవెళ్ల మాజీవార్డ్ మెంబర్ అశోక్ కాలనీ వాసులు సాయికిరణ్ అంజన్ గణేష్ తదితరులు పరిశీలించారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీలేని కృషి చేస్తాం

## -శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ట్రాఫిక్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... దీప్తి శ్రీ నగర్ కాలనీ లో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారుఅని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలిసి పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినదిఅని,సాఫ్ట్ వెర్ ఉద్యోగులు,పాఠశాలల కు,కళశాలలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగులకు,వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,రోడ్డు విభాగిని ఏర్పాటు చేస్తామని,రోడ్డు ఆక్రమణ ల పై ఉక్కుపాదం తో తొలగిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పనులు పై అధికారులకు పలు సూచనలు,సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అవసరమున్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. అదేవిధంగా శేరిలింగంపల్లినియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్ గాంధీ. పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,అక్బర్ ఖాన్,సాజిద్,నరేందర్ బల్లా, ప్రసాద్ కాలనీ వాసులు సీతారామయ్య, పూర్ణచంద్రరావు,చంద్రశేఖర్,రామారావు, నారాయణ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



**దోమ ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి ):** మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకను మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జ్యోతిరావ్ పూలే, సావిత్రి భాయి పూలే విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ చెయ్యడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపనను వచ్చే ఏడాది జనవరి 03 సావిత్రి భాయి పూలే జయంతి వరకూ గ్రామ పెద్దలు,యువకులు వివిధ కుల సంఘాలు,యువజన సంఘాల సహకారంతో పూర్తి చేస్తామని సర్పంచ్ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు గోపాల్ గౌకు,మోత్కూర్ ప్రైమరీ స్కూల్ హెచ్ యం పాండు,రిపోర్టర్ సురేష్,దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు తదితరులు మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిరావ్ పూలే భారతదేశంలో ఆనాడు ఉన్న కులవివక్ష ను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని,అదేవిధంగా స్త్రీలు విద్యనభ్యసించడానకి దేశంలోనే మొట్టమొదటి పాఠశాల ను స్థాపించారని కొనియాడారు. నేటి యువత వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామంలోని వివిధ యువజన సంఘం సభ్యులు,వివిధ పార్టీల నాయకులు మరియు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ లు,వార్డు మెంబర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు:

## - తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు. పెన్స్ స్టేషనరీ అందించారు కన్వీనర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ... పూలే సామాజిక తత్త్వవేత్త. ఉద్యమ కారుడు సంఘ సేవకుడు అని అన్నారు. మనుషులు సర్వతోముఖాభివృధి చెందాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని చెప్పారు. దేశంలోని బహుజనులకు. మహిళలకు విద్యను ప్రోత్సహించి నపుడే సర్వతోముఖాభివృధి సాధ్యమని భావించి వారి అభ్యున్నతికై కృషి చేసిన మహోన్నతుడు పూలే అన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే బాలికల విద్యకోసం కృషి చేసిన మొదటి మహిళా అధ్యాసకురాలు. భార్యను సమాజ చైతన్యానికి అంకితం చేసిన ఘనత అయనదే. తొలి బాలికా పాఠశాలను స్థాపించిన ఘనత పూలేకే దక్కింది. వితంతు వివాహాలను ప్రోత్సహించి. బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. ముఖ్యంగా అనాధ బాలల కోసం వితంతు స్త్రీలకోసం అనాధ ఆశ్రమాలను నెలకొల్పిన మానవతా వాది పూలే సమానత్వం స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన కోరిక సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం భారత దేశానికి చాలా అవసరమనే సందేశాన్ని అందించిన మహాత్మా పూలే నాకు గురువని అంబేడ్కర్ అన్నారు. తన రచనలద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన గొప్ప ఉద్యమ కారుడని కొనియాడారు. స్త్రీ విద్య. దళిత బహుజనుల అభ్యున్నతికోసం కుల వివక్ష నిర్మూలనకోసం తమ జీవితాలను అంకితం చేసిన పుణ్య దంపతులని కొనియాడారు. నేటి యువత వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోని బహుజనుల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేయడమే మనం వారికి అర్పించే నిజమైన నివాళులు అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మెర్సీ. ఉపాధ్యాయురాలు శోభ. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మల్లేష్. కొక్కుల జనార్దన్. అమ్మయ్య చౌదరి. శివరామకృష్ణ. చంద్రశేఖర్. సింగారయ్య. తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత పూలే

**- సిపిఐ నాయకులు**



**చేవెళ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** సమాజంలో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళలకు విద్యా అవకాశాల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఐ నాయకులు కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ కే రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభులింగం, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మంజుల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, సమాన హక్కులు కల్పించేందుకు పూలే నిరంతరం కృషి చేశారని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అపారమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శం అని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని, యువత పూలే ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబురావు, లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- తంగడపల్లిలో పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ**





**చేవెళ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** మహనీయుల ఆశయాలు, ఆలోచనా విధానాలు నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం రాత్రి చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జేబీ రాజు స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీకలని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలను అధిగమించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే వారి సంకల్పం నేటికీ మార్గదర్శకమని అన్నారు. విద్యనే శక్తిగా భావించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహనీయులు చేసిన కృషి అపారమని గుర్తుచేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం చేయడం, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, యువత విద్యతో ఎదగడం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాజ్యాంగ విలువలను కాపాడటం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం ద్వారా మాత్రమే మహనీయుల ఆశయాలను సాకారం చేయగలమని తెలిపారు. యువత మహనీయుల జీవిత చరిత్రలను చదివి, వారి ఆలోచనలను తమ జీవితాల్లో అమలు చేసుకుంటే సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకటరెడ్డి, సర్పంచ్ రాములు, దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బ్యాగరి రాజు, మండల నాయకులు, తంగడపల్లి అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- వివేకానంద ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి**

**- వివేకానంద కాలేజీలో ఘనంగా ఫేర్‌వెల్**








**చేవెళ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి సూచించారు. శనివారం కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులకు భావోద్వేగ వీడ్కోలు పలికారు. సీనియర్లు తమ అనుభవాలను పంచుకుంటూ జూనియర్లకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద బోధనలు ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మా రైతుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తాం

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**- రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**- భూములివ్వని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం**

**- భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమన్న రైతులు**

**- నాలుగు గ్రామాల ఫార్మా బాధిత రైతులు**



**యాచారం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీకి భూములు ఇవ్వని రైతుల సమస్యల్ని పరిష్కరిస్తామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని వివాహానికి హాజరైన ఎంపీ, చైర్మన్ ను ఫార్మాసిటీ బాధిత నాలుగు గ్రామాల రైతులు వారిని కలిసి ఫార్మాసిటీకి భూములు ఇవ్వని రైతుల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. తామంతా వ్యవసాయ భూములపై ఆధారపడి ఉన్నామని, భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని చెప్పారు. భూములు ఇస్తే ఉపాధిని కోల్పోతామని ఊరు మినహాయించి ఏది మిగలదని తమ గోడు వెల్లబోసుకున్నారు. ఫార్మాసిటీ భూ సేకరణలో ఫార్మాసిటీకి భూములు ఇవ్వని పట్టా రైతుల భూములు దాదాపు 2000 ఎకరాలు ఉన్నాయని, భూ సేకరణ నుంచి ఆ భూమిని మినహాయిస్తే రైతులకు మేలు జరుగుతుందని ఈ క్రమంలో ప్రతి గ్రామానికి 500 ఎకరాల చొప్పున వ్యవసాయంతో పాటు గ్రామాలు సుస్థిరంగా ఉంటాయని రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయమని రైతుల సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. అయితే మరోసారి కోదండ రెడ్డితో ఈ విషయం చర్చించి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంత్రి శ్రీధర్ బాబు వద్దకు విషయాన్ని తీసుకెళ్లి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అదే నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచులు ముత్యాల వెంకటరెడ్డి, దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కానమోనిగణేష్, మహిపాల్ రెడ్డితో పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



**శామీర్ పేట్, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి)** ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదువాలని పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ హైదరాబాద్ సోమిరెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షల నిర్వహణ వివిధ అంశాలను ఉపాధ్యాయులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పొందుతున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న అనేక సదుపాయాలు డిజిటల్ పాఠ్యాంశాల గురించి తెలియజేస్తూ విద్యార్థులందరూ, జీవితంలో ప్రభుత్వం అందజేసే ప్రతి సదుపాయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు లక్ష్యంతో చదివి జీవితంలో అత్యున్నతంగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి కమలాకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగపై దూషణలను ఖండిస్తున్నాం

**- ఓరుగంటి సత్యం గౌడ్ పై చర్యలు తీసుకోవాలి**

**- సిఐ నందీశ్వర్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకుల ఫిర్యాదు**

**యాచారం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగపై వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షుడు మూలి మహేష్ ఇతర నాయకులు చెప్పారు. శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు సిఐ నందీశ్వర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు అందజేశారు. సోషల్ మీడియాలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగపై మంచాల గ్రామానికి చెందిన ఓరుగంటి సత్యం గౌడ్ పద్మశ్రీ మందకృష్ణ పై వ్యక్తిగత దూషణలు చేశారని చెప్పారు. అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, సీనియర్ నాయకులు చింతుల్ల సాయిలు , జోగు అంజయ్య తదితరులు ఫిర్యాదు అందజేసిన వారిలో ఉన్నారు



# డిగ్రీ గెస్ట్ లెక్చరర్లకు యూజీసీ నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వాలి...

## - ప్రజా ప్రభుత్వ హామిని నిలబెట్టుకోవాలి....

## - గెస్ట్ లెక్చరర్ల రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్రా ఈశ్వర్లాల్



**సోమాజిగూడ,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నడిగ్రీ గెస్ట్ లెక్చరర్ల ఎంపికలో త్రీమెన్ కమిటి డెమోను రద్దు చేసి, యూజీసీ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని గవర్నమెంట్ గెస్ట్ లెక్చరర్ ల అసోసియోషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్రా ఈశ్వర్లాల్ కోరారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామిలో భాగంగా తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెగ్యూలర్ లెక్చరర్ల కంటే తాము అధనంగా పని చేస్తున్నప్పటికీ తమకు వస్తున్న వేతనం తమ కుటుంభ పోషణకు భారంగా మారిందని, అప్పుల పాలు కావల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతల్లో ఘణం సంపాధనలో శూన్యం అన్న చందంగా తమ కుటుంభాల పరిస్థితి ఉందని వాపోయారు. గతంలో కాంగ్రెస్ మెనిఫస్టోలో ఇచ్చిన రూ. 50 వేల వేతనాన్ని వెంటనే అమలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా తాము గ్రమీణ స్థాయిలో పేద విధ్యార్థులకు విద్యను అందిస్తు ప్రభుత్వానికి అండగా ఉంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల పాలన ప్రక్రియలో తాము చేస్తున్న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 149 ప్రభుత్వ కాలేజీల్లో 1,940 మంది లెక్చరర్లము పనిచేస్తూ ప్రభుత్వానికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి చల్లా నరేందర్, సభ్యులు వెంకటేశం, గంగాధర్, మాతంగి రాజు, ఈసారం శ్రీనివాస్, తేమాజీ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాజగోపాల్ నగర్ సభ్యులు

**భూ బకాసురులు అక్రమంగా జరిపిన భూ విక్రయాలు**

**అందులో కోకొల్లలుగా వెలసిన అక్రమ నిర్మాణాలు**

**భూ హక్కుల కోసం 42 ఏళ్లుగా న్యాయపోరాటం**

**ఐలాపూర్ భూవివాదంపై హైడ్రా చర్యలను స్వాగతిస్తున్నాం**

**ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు**



**సోమాజిగూడ,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : ఓ స్థల విషయమై న్యాయస్థానంలో కొనసాగుతున్న భూవివాదం సమస్యపై కోర్ట్ విధించిన ఆదేశాలను ధిక్కరిస్తూ భూ విక్రయాలు జరిపి అందులో అక్రమంగా వెలసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా చేపట్టిన చర్యలను స్వాగతిస్తున్నామని బాధితులు అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐలాపూర్ గ్రామంలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను తాము స్వాగతిస్తున్నట్లు ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సందీప్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 119 నుంచి 220 ల లో ఉన్న భూమి పై న్యాయస్థానంలో కేసు కొనసాగుతుందని అన్నారు. కాగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ద్వారా భూమిని కొనుగోలు చేసిన బాధితులు సదరు భూ హక్కుల కోసం గత 42 ఏళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే గడిచిన సమయంలో న్యాయస్థానం ఐదుసార్లు స్టేటస్కో విధించిందని తెలిపారు. పలువురు కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ సదరు స్థలాలను విక్రయించగా అందులో కోకొల్లలుగా అక్రమ నిర్మాణాలు వెలిశాయని అన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా హైడ్రా అక్రమ నిర్మాణాలపై హైడ్రా చేపడుతున్న చర్యలు హర్షనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తమ న్యాయపోరాటం తుది దశకు చేరుకుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రవికాంత్ రెడ్డి, కృష్ణ, సురేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్నాండెజ్ హాస్పిటల్ లో జాతీయ మాతృత్వ సంరక్షణ దినోత్సవం నిర్వహణ

**బంజారాహిల్స్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకునే జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా... గర్భధారణ, ప్రసవ సమయంలో ప్రతి మహిళ సురక్షితమైన, గౌరవప్రదమైన ప్రయాణాన్ని అనుభవించేలా సహకారం అందించడంలో ఫెర్నాండెజ్ హాస్పిటల్ తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తారకేశ్వరి సురపనేని మాట్లాడుతూ తల్లి సంరక్షణ, సురక్షిత మాతృత్వం అనేది కేవలం ప్రసవం వరకే పరిమితం కాదని నొక్కి చెప్పారు. "సురక్షిత మాతృత్వం అంటే కేవలం ప్రసవం మాత్రమే కాదు... అది మహిళల ప్రయాణంలోని ప్రతి దశలోనూ వారికి అండగా నిలవడం. ఫెర్నాండెజ్‌లో, ఈ సంరక్షణ గర్భధారణకు ముందే ప్రారంభమవుతుంది. గర్భధారణకు ముందు ఇచ్చే కౌన్సెలింగ్ ద్వారా మహిళలు ఆరోగ్యకరమైన ప్రసవానికి సిద్ధపడటానికి సహాయపడుతుంది," అని ఆమె అన్నారు. ప్రసవం తర్వాత తల్లుల సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ తారకేశ్వరి ప్రత్యేకంగా వెల్లడించారు... "మా బాధ్యత డెలివరీతో పూర్తవదు... తల్లుల కోసం ప్రత్యేక క్లినిక్‌లతో సహా ప్రసవానంతర మద్దతు, వారి దీర్ఘకాలిక ఆరోగ్యం, శ్రేయస్సును నిర్ధారించడంలో ఒక ముఖ్యమైన భాగం" అని పేర్కొన్నారు.



# 26న సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ లైవ్ కాన్సర్ట్

**బంజారాహిల్స్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : ఈ నెల 26న హారిస్ జయరాజ్ లైవ్ కాన్సర్ట్ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ మరియు కారుణ్య లు కలసి ఏప్రిల్ 26న బౌల్డర్ హిల్స్‌లో జరగనున్న లైవ్ కాన్సర్ట్ లో పాల్గొననున్నారని తెలిపారు. 'ఆరెంజ్' సినిమా రీ-రిలీజ్ సమయంలో ప్రేక్షకుల నుంచి వచ్చిన అద్భుతమైన స్పందన చూసి, తెలుగు ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా ఈ షో చేయాలనిపించిందని తెలిపారు. అలాగే ఈ కాన్సర్ట్ తెలుగు అభిమానులకు ప్రత్యేకమైన ట్రీట్ అవుతుందని, ముఖ్యంగా ఆరంజ్ మూవీ, వాసు మరియు ఘర్షణ సినిమాల పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. ఈ కాన్సర్ట్ ప్రత్యేకత గురించి మాట్లాడుతూ, 13 సింగర్స్ తో పాటలు పాడబోయే గాయకులందరూ ఆ పాటల అసలు గాయకులే కావడం ఈ షోకు ప్రత్యేకమైన ఆకర్షణ అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జొర క్లబ్ నిర్వాహకులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందించే కార్యక్రమంగా, హైదరాబాద్ ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సంగీత వేడుకగా నిలుస్తుందని తెలిపారు. టికెట్లు ప్రస్తుతం డిస్ట్రిక్ట్ బై జోమాటో అందుబాటులో ఉన్నాయన్నారు.



# జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కులసంఘాల నాయకులు



**షాబాద్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి )** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు జడల రాజేందర్ గౌడ్ తమ్మలి రవీందర్ రాపోలు నర్సింలు వెంకట్ యాదవ్ రమేష్ యాదవ్ రాము షాబాద్ సర్పంచ్ అశోక్ ధర్పల్లి రవి సాక్షి రిపోర్టర్ రామచంద్రయ్య సుధాకర్ ప్రవీణ్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిరావు పూలే విశేషంగా కృషి చేశారని అన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన సేవలు అపారమన్నారు . బాలికలు, మహిళల విద్యాభివృద్ధి కోసం అలాగే వితంతువుల అభ్యున్నతి కోసం పూలే అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారుఆడపిల్లల చదువుల గురించి కృషిచేసి అప్పుడే పాఠశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ రాము సత్యనారాయణ కమ్మరి శ్రీనివాస్ రజక సంఘం అధ్యక్షులు చంద్రయ్య కుర వెంకటయ్య లింగం మాసయ్య గౌరీ శంకర్ చెందిప జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని



**అమీర్ పేట్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : బల్కంపేట కు చెందిన బిఆర్ఎస్ నాయకులు మల్లయ్య గౌడ్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. మల్లయ్య ఇటీవల గుండె చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని బల్కంపేట లోని సన్ రైజ్ అపార్ట్ మెంట్ లోని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, నారాయణ రాజు, సుమిత్ సింగ్ తదితరులు ఉన్నారు.

# కాంక్రీట్ బ్లాక్ పేవ్‌మెంట్‌పై 13వ అంతర్జాతీయ సదస్సు




**జూబ్లీహిల్స్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** : భారతదేశంలో మొదటిసారిగా 13వ అంతర్జాతీయ కాంక్రీట్ బ్లాక్ పేవ్‌మెంట్ సదస్సును పేవర్స్ అండ్ బ్లాక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (పిబిఎంఎ) ఘనంగా నిర్వహించింది అని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సును నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రారంభించారన్నారు. కాంక్రీట్ , సెగ్మెంటల్ పేవింగ్ టెక్నాలజీలలోని తాజా పరిణామాలపై పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి ఈ కార్యక్రమానికి పరిశ్రమ, పరిశోధన, కన్సల్టెంట్లు, సరఫరాదారులు మరియు ప్రభుత్వ సంస్థల నుండి నిపుణులను స్వాగతిస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా , ప్రపంచవ్యాప్తంగా సుస్థిర పేవ్‌మెంట్ పరిష్కారాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి శాస్త్రీయ పురోగతి , ఆచరణాత్మక అమలు కలిసే ఒక కీలక అంతర్జాతీయ వేదికగా ఐసిసిబిపి తనను తాను స్థిరపరుచుకుందన్నారు. 1980లో ప్రారంభమైనప్పటి నుండి, అంతర్జాతీయ కాంక్రీట్ బ్లాక్ పేవ్‌మెంట్ సదస్సు (ఐసిసిబిపి) బ్లాక్ పేవ్‌మెంట్ల రూపకల్పన మరియు నిర్మాణంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక ప్రపంచ వేదికగా నిలుస్తోందన్నారు.

# శ్రీ విజయగణపతి దేవస్థానంలో ఉద్రిక్తత

### - కొత్త కమిటీ ఏర్పాటుపై వివాదం
### పాత కమిటీ సభ్యుల ఆందోళన



**అల్వాల్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** భూదేవి నగర్ కాలనీలోని శ్రీ విజయగణపతి దేవస్థానం (7 టెంపుల్స్) పరిధిలో శనివారం నిర్వహించిన నూతన కమిటీ ఏర్పాటు ప్రక్రియ ఉద్రిక్తతలకు దారి తీసింది. భక్తులు, కాలనీ పెద్దలు సమక్షంలో శాంతియుతంగా సాగాల్సిన సమావేశం, పాత కమిటీ సభ్యుల జోక్యంతో వివాదాస్పదంగా మారింది. దేవాలయ కమిటీ ఎన్నికలు గత 13 సంవత్సరాలుగా నిర్వహించకుండా అదే కమిటీ కొనసాగుతున్న నేపథ్యంలో, పారదర్శకంగా కొత్త కమిటీని ఎన్నుకోవాలని కాలనీవాసులు నిర్ణయించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యుల అభిప్రాయాల మేరకు కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. భక్తుల సమక్షంలో తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగినదని నిర్వాహకులు తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటైన అనంతరం, పాత కమిటీకి చెందిన కొందరు సభ్యులు అక్కడికి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్. లక్ష్మణరావు సహా మరికొందరు వ్యక్తులు సమావేశాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి క్షణాల్లో ఉద్రిక్తంగా మారింది. సమావేశాన్ని వీడియో తీస్తున్న ఫోటోగ్రాఫర్‌ను ఆపుతూ, ఆర్. లక్ష్మణరావు వీడియో చిత్రీకరణను అడ్డుకుని, పరికరాలను ధ్వంసం చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో అక్కడున్న భక్తుల్లో ఆందోళన నెలకొంది. కొంతమంది వ్యక్తులు దుర్భాషలాడుతూ కాలనీవాసులను అవమానించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలు, వృద్ధులు సహా పలువురు ఈ ఘటనతో భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. దేవాలయం శాంతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉండాల్సిన ప్రదేశంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ పరిపాలన పారదర్శకంగా ఉండాలని, సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ ఘటనపై బాధితులు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అవసరమైతే కోర్టును ఆశ్రయించి న్యాయం పొందుతామని వారు స్పష్టం చేశారు. కాలనీ పెద్దలు, బాధ్యతాయుత వ్యక్తులు కలిసి సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని సూచిస్తున్నారు. భక్తులందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా కొత్త కమిటీని ఏర్పాటు చేసి, దేవాలయ నిర్వహణను సక్రమంగా కొనసాగించాలని కోరుతున్నారు.

## అల్వాల్‌లో ప్రెస్ క్లబ్ భవనానికి ఘనంగా భూమి పూజ



**అల్వాల్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ పట్టణంలో ప్రెస్ కార్యకలాపాలకు మరింత బలాన్ని చేకూర్చే దిశగా అల్వాల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శనివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అల్వాల్ సీఐ ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రెస్ వర్గాలు సమాజానికి అద్దం పట్టే బాధ్యతను నిర్వర్తిస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటి ప్రెస్ కార్యకలాపాలకు సొంత భవనం ఎంతో అవసరమని, భవన నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకమని, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు రాములు, మల్లేష్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్, చంద్రశేఖర్, శివకుమార్, దేవేందర్, శ్రీరాములు, రాజేష్, ఉపేందర్, శేఖర్, సురేష్, హరి ప్రకాష్, కిరణ్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే వేడుకలు

### - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
### - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు, సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. శిక్షణ ద్వారా సమాజ మార్పు సాధ్యమని విశ్వసించిన ఆయన, మహిళల విద్య, దళితుల హక్కులు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి వెలుగుదీపంలా నిలుస్తోంది. అలాంటి మహానేతను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనలో మనమందరం ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్ పూలే యువజన సంఘం వారు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సంఘసంస్కర్తగాసామాజికవేత్తగా సమసమాజస్థాపనకై అహర్నిశలు కృషి చేసి...కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి,రచయిత మహత్మ శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళి అర్పించిన;డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్,పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత,వారితో పాటు కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయుని ఘన నివాళి అర్పి ంచిన;నరేందర్ మహారాజ్‌టీవీ ఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మరియు దళిత బహు జన నాయకులు,విద్యార్థి సంఘ నాయకులు, బిసి ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

### - కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కామినేని చౌరస్తా వద్ద మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా విద్యా విస్తరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే గారని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన కృషి అమోఘమని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య అందించడం ద్వారా సమాజాన్ని మార్పు దిశగా తీసుకెళ్లిన మహోన్నత సంస్కర్తగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు గుండె కిరణ్ కుమార్,కొత్త దామోదర్ గౌడ్, బొమ్మ రఘురాం నేత,శ్రీధర్ మరయు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వేడుకలు

### - గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డా. బీ. ఆర్. కే. ఆర్. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో తెలంగాణ ఆయుష్ టీచర్స్ అసోసియేషన్ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. యన్ ఉమా శ్రీనివాస్ రావు ఉప అధ్యక్షురాలు డా. సుజాత కోశాధికారి డా. నరసింహ,ముఖ్య అతిథి హైద్రాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు యం. బి. క్రృష్ణా యాదవ్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాదేవి , డా. జోహార్ ఆచార్యులు డా. సునీతా జోషి,డా. అరుణ గాయత్రి,డా. సంధ్యారాణి,
డా. విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో అంతర్గత కుమ్ములాటలు

### - మాజీ కార్పొరేటర్ పై కేసు నమోదు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మనసురాబాద్ డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ లో అంతర్గత కుమ్ములాటలు బిజెపి సీనియర్ నాయకులు ముత్యం రెడ్డిపై పై చేయి చేసుకున్నారు అనివారు అన్నారు మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కార్యకర్తల సమావేశంలో సమస్యల మీద తప్పు ద్రోవ పట్టిస్తున్నందుకు విమర్శించిన ముత్యం రెడ్డి విలేకరుల సమావేశంలో కన్నీటి పర్వతమయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చేయి చేసుకున్న ఘటనలలో ప్రక్కన ఉన్న కార్యకర్తలు కూడా చోద్యం చూస్తూ ఉన్నారు తప్ప ఈ విషయంపై ఎలాంటి స్పందన లేకుండా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు నాకు జరిగిన ఈ అవమానం పై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని ఈ సందర్భంగా అన్నారు మాజీ కార్పొరేటర్ వారిపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆమంచ శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

### గద్దె విజయ్ నేత "టిడిపి" మల్కాజిగిరి అడహాక్ కమిటీ మెంబర్




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి.ఎన్.రెడ్డి డివిజన్లోని ఎన్జీవోస్ కాలనీ బస్ స్టాప్ లో గద్దె విజయ్ నేత మల్కాజిగిరి టిడిపి అడ హక్ కమిటీ సభ్యుడు, బి.యన్.రెడ్డి డివిజన్ టిడిపి కంటెస్టెంట్ కార్పొరేటర్ సామాజికవేత ఆధ్వర్యంలో మూడవ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ చలివేంద్రాన్ని వాటర్ బోర్డ్ డీజీఎం నాగరాజు చేతుల మీదుగా మజ్జిగతో ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు ఏరియా మేనేజర్ బి భాను ప్రకాష్‌రెడ్డి సి ఎస్ ఆర్ ముత్తూస్ గ్రూప్ మేనేజర్ లక్ష్మీనారాయణ కూడా పాల్గొనడం జరిగినది మరియు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు వెంకటేశ్వరరావు అజరత్ నాయుడు జంగారెడ్డి , సత్యనారాయణ బుగ్గయ్య , బీ ట్టి ప్రసాద్ సాయిబాబా ఉదయ్ రెడ్డి మరియు నాయకులు, ధనలక్ష్మి ఆంజనేయులు , మురళీధర్ అశోక్ శివనేత, రామస్వామి రాహుల్ , కిషోర్ గౌడ్,కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది, గద్దె విజయ్ నేత మాట్లాడుతూ బి. యన్. రెడ్డి డివిజన్లోని వివిధ ప్రాంతాలలో గత 20 సంవత్సరాలుగా ఆరు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని అందులో భాగంగా ఈరోజు కాలనీ బస్ స్టాప్ లో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అదే విధంగా ప్రజలకు అవసరమయ్యే ఏ కార్యక్రమాలైనా చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు

## పూలే సేవలు చిరస్మరణీయం

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు సమాజానికి చిరస్థాయిగా నిలిచిపోయాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా



నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూలే ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామాజిక విప్లవానికి ప్రతీక అని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి అజ్ఞానంపై పోరాటం సాగించారని పేర్కొన్నారు. స్త్రీ విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో నిలిచారని, సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. సత్య శోధక్ సమాజ్ స్థాపన ద్వారా కుల నిర్మూలనకు కృషి చేసి, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని వివరించారు. పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, వివక్ష లేని సమాజ నిర్మాణమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి మాట్లాడుతూ.. పూలే సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### - బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
### - చేవెళ్లలో ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వం, న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పూలే మహానుభావుడు, గొప్ప సామాజిక సంస్కర్త, విద్యోద్యమ పితామహుడిగా కొనియాడారు. మహిళా విద్య, దళితుల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. పూలే ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగినవని తెలిపారు. సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమని గుర్తు చేశారు. పూలే చూపిన మార్గంలో నడిస్తేనే సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దోళ్ల దయాకర్, మనిషా అనంతరెడ్డి, మీనాక్షి సత్యనారాయణ, బీజేపీ నాయకులు జై శంకర్ గౌడ్, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, అభిలాష్, అభిశేఖర్ రెడ్డి, గణేష్, జయసింహ, దామోదర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## సైనిక్‌పురిలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరు
### -- పూలే, సావిత్రిబా సేవలకు ఘన నివాళి



**సైనిక్‌పురి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి )** సమానత్వ సందేశంతో సమాజ మార్పుకు బాటలు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు సైనిక్‌పురిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటాల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ఈ దేశం గర్వించే ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ రూపకర్త బి. ఆర్. అంబేద్కర్ గారికి గురువుగా, మార్గదర్శకుడిగా నిలిచిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే గారి ఆశయాలు సమాజానికి వెలుగునిచ్చే దీపస్తంభంలాంటివని అన్నారు. పూలే గారి 199వ జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకోవడం ద్వారా ఆయన త్యాగాలను మరోసారి స్మరించుకోవాలని, ఆయన చూపిన మార్గం నేటి తరానికే కాదు, రాబోయే తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాహితం కోసం అంకితభావంతో పని చేయడం అంటే ఏమిటో పూలే గారి జీవితం స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. అలాగే పూలే గారి సతీమణి సావిత్రిబాయ్ పూలే గారి సేవలను ఆయన ప్రత్యేకంగా గుర్తుచేశారు. మహిళలకు విద్య అందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి, ఆనాటి కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడి ఆడపిల్లలకు చదువు చెప్పిన తొలి గురువుగా సావిత్రిబాయి నిలిచారని కొనియాడారు. దేశంలో మహిళా సాధికారతకు సావిత్రిబాయి వేసిన పునాది అపారమని, మిలటరీ, అంతరిక్షం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో మహిళలు ఎదగడానికి ఆమె స్ఫూర్తి కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన దానికి కూడా సావిత్రిబాయి

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

### - సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి మహాత్ముని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ పూలే కేవలం ఒక వ్యక్తి కాదు సమాజంలో ఉన్న అసమానతలపై ప్రశ్న వేసిన ఒక చైతన్యం. వారి ఆశయాలు అమలు కావడం కోసం మనం ఎంతో కృషి చెయ్యాలి. విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పేద ప్రజలకు నిజమైన ఫలాలు అందినప్పుడు, పేద వర్గాలకు నిజంగా రాజ్యాధికారం దక్కినప్పుడు మాత్రమే వారి ఆశయాలు సాధించిన వారము అవుతాము అని అన్నారు నేటి వ్యవస్థలో పెట్టుబడి, కార్పొరేట్ ప్రభావం బలంగా వినిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల హక్కులు, పేదల అభివృద్ధి మరింత బలపడాలి. పాలన నిజంగా ప్రజల చేతికి చేరినప్పుడే పూలే కల సాకారం అవుతుంది అని అన్నారు మహిళల విషయానికి వస్త స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు, రేపు 50 శాతం వరకు చట్టపరమైన అసెంబ్లీ పార్లమెంట్ లో



అవకాశాలు రానున్నాయి . కానీ ఆ పదవుల్లో నిజమైన అధికార సార్ధకత ఎంతవరకు ఉండబోతుందన్నదే ప్రశ్న.చాలాచోట్ల మహిళల పేరుతో పదవులు ఉన్నా... నిర్ణయాలు మాత్రం వేరే చేతుల్లోనే కొనసాగుతున్నాయి. ఇదేనా పూలే గారి కల అని ప్రశ్నించారు సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేశారు. ప్రతి ఆడపిల్ల చదువుకోవాలి... ప్రతి మహిళ స్వతంత్రంగా నిలబడాలి అన్నదే వారి సంకల్పం.మనం వారి ఆశయాలను కొనసాగిస్తున్నామా లేక కేవలం వేడుకలకే పరిమితం చేస్తున్నామానిజమైన నివాళి అంటే పూలమాలలు వేయడమే కాదు మహిళలకు నిజమైన స్వేచ్ఛ ఇవ్వడం వారి చేతిలో నిజమైన అధికారం ఇవ్వడం గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు పేద ప్రజలకు విద్య, వైద్యం, జీవనోపాధి అవకాశాలు అందించడం. అప్పుడే అది మహాత్మా పూలే గారికి మన ఘనమైన నిజమైన నివాళి అవుతుందన్నారు

## పూలే ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా దుగ్గాని శ్యామల



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దుగ్గాని శ్యామల సేవలను గుర్తించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆమెను పూలే ఉత్సవ కమిటీలో కో కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా దుగ్గాని శ్యామల మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు ఈ బాధ్యతలను అప్పగించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి బీసీ సంక్షేమం కోసం పాటుపడతానని దుగ్గాని శ్యామల తెలిపారు.

# జ్యోతి రావు పూలే కు ప్రజలు ఇచ్చిన బిరుదు మహాత్మ

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** సామాజిక సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే కు ప్రజలే మహాత్మ అనే బిరుదు ఇచ్చారని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ అన్నారు. అంటరాని తనం కుల వ్యవస్థ రద్దు కోసం తన జీవితమంతా పోరాటం చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా శనివారం సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి కాలనీ ఫెజ్ 2 సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన నివాళి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్రకౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరై మాట్లాడారు. మహిళల సాధికారత కొరకు మహిళా అభివృద్ధి కొరకు స్త్రీ పురుష సమానత్వం కొరకు నిరంతరం పోరాడి తన భార్య సావిత్రి భాయి పూలే ని దేశంలో లోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అని అన్నారు. బ్రాహ్మనియ ఆధిపత్య భావజాలంని వ్యతిరేకించి సమానత్వం కోసం పోరాడిన జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు స్త్రీ పురుష సమానత్వం కోసం ఆధిపత్య భావజాలం రద్దు కొరకు నిరంతరం పోరాడాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, నాయకులు అరుణ, శేఖర్, పొన్నాల యాదగిరి, నర్సింహా,యాదగిరి,మధు, వినోద్ నాయక్, ఈశ్వరయ్య,నిరంజన్, సైదులు ముదిరాజ్,యాదగిరి, ఆటో రాములు,చిర్రా కవిత,సుజాత, వీరేష్, కొత్తూరు సుభద్ర, మహేందర్,అచ్చు నారాయణ, కారంపూడి వెంకటయ్య, అశోక్, కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్య, సామాజిక సమానత్వం కొరకు పోరాడిన నాయకుడు జ్యోతిరావు పూలే

**- శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి**

**- శంషాబాద్ లో ఘనంగా బాపు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**- పాల్గొన్న శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** మహిళా విద్య, సామాజిక సమానత్వం కొరకు పోరాడిన నాయకుడు బాపు జ్యోతిరావు పూలే అని శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని శంషాబాద్ బస్టాండ్ వద్ద శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బాపు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గర్వించే ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి



కాదు రాబోయే తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు ప్రజాహితం కోసం అంకితభావంతో పనిచేయడం అంటే ఏమిటో జ్యోతిరావు పూలే గారి జీవితం స్పష్టంగా చూపిస్తుంది అన్నారు. మహిళా విద్యా దళితుల అభ్యున్నతి సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పూలే చూపిన మార్గంలో నడిస్తేనే సమానత్వం న్యాయం సాధ్యమవుతుందని యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొనమొల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్, జయసింహ, శ్రీనివాస్, రాఘవేందర్, రమేష్, పరంధాములు, మురళి గౌడ్,గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, విద్యా కోసం పూలే కృషి చిరస్మరణీయం: కేయంఆర్

**- ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి**



**పరిగి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ రావు పంతులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, భాస్కర్, పార్టీ నాయకులు ఎదిరే కృష్ణా, బలాల, పట్టణవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**- హాజరైన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతి బా పూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, రవికుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చలివేంద్రాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పికెట్ లక్ష్మీనగర్ ప్రాంతంలో సామాజిక సేవాభావంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ప్రారంభించారు. స్థానిక యువకుడు గిరిధర్ తన స్నేహితులతో కలిసి వేసవి వేడి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా గత 15 సంవత్సరాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులు, ప్రయాణీకులకు చల్లని తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. ఆ సేవా కార్యక్రమాలకు ప్రేరణగా తీసుకుని గిరిధర్ తన స్నేహితులతో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. సామాజిక బాధ్యతతో ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రవణ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** మహాత్మా జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బోడ శ్రవణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ మండల కార్యాలయాల వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర హరికృష్ణ, గ్యార నరేష్, పల్లపు కుమార్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ ఐక్యతతోనే పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టగలం

**- ఏప్రిల్ 15 వరకు జరిగే సామాజిక ఉద్యమ సంఘీభావ క్యాంపెన్ ను విజయవంతం చేయండి**

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికవర్గ ఐక్యత ద్వారనే త్రిప్పి కొట్టగలమని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి అధ్యక్షతన రాజేంద్రనగర్ లోని శివరాంపల్లి లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి సామాజిక సంఘీభావ నిధి కార్యక్రమాన్ని నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికవర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్స్ వల్ల 10 గంటలు పని చేయించుకునే పరిస్థితులు, శ్రమ దోపిడి, వెట్టిచాకిరీ, పెట్టుబడి దారి వ్యవస్థ కు అనుకూలంగా ఏర్పడిన నేపథ్యంలో పోరాటాలకు సిద్ధమావ్వాలని యువ కార్మికులు, యువ నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరముందని చెప్పారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సామాజిక ఉద్యమ సంఘీభావ పిలిపులో భాగంగా వారు స్వయంగా కార్మికుల నుండి విరాళాలలు సేకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రేఖ్యా నాయక్, పిట్టల శ్రీనివాస్, కుక్కల శంకర్, బుగ్గయ్య, ఆకుల యాదయ్య, విజయ్ కుమార్, తిరుపతి, బాలు నాయక్, అరవింద్ చెన్నకేశవులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** యువత డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి హెచ్చరించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవనంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి యోగ, ధ్యానం, విద్య, క్రీడలు వంటి మంచి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ 1908 కు అందించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ వహించాలని, అనుమానాస్పద విషయాలు గమనిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి,తెలంగాణ ఈగల్ ఫోర్స్ రాంబాబు నాయక్, డ్రగ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్,డాక్టర్, చంద్ర శేఖర్, అబ్దుల్ హఫీజ్, శాంతా బాయి, శంకరమ్మ, మెడికల్ స్టూడెంట్స్, నర్సింగ్ స్టూడెంట్స్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు శ్రీశైల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు

**-తాండూరు ఇంఛార్జిగా నియామకం**

**-శుభాకాంక్షలు చెప్పిన పార్టీ శ్రేణులు**

**తాండూరు ఏప్రిల్ 11ప్రజా జ్యోతి :-** తాండూరు బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎట్టకేలకు పంజుగుల శ్రీశైలం రెడ్డికి అప్పగించారు. బిఆర్ఎస్ పార్టీ రథసారథి, పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న పార్టీ సీనియర్ నాయకుడు పంజుగుల శ్రీశైల్ రెడ్డి ని బీఆర్ఎస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో శనివారం రోజు తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పకడ్బందీగా జరిగేలా చూడాలని నూతనంగ ఇంఛార్జి బాధ్యతలు చేపట్టిన శ్రీశైల్ రెడ్డి కార్యకర్తలకు సూచనలు చేశారు. బోగస్ ఓట్ల తొలగింపు సజావుగా జరగడానికి, ఈ ప్రక్రియలో అధికార పార్టీ అక్రమాలు అడ్డుకోవడానికి నియోజకవర్గంలోని ప్రతి




పోలింగ్ బూత్‌కూ ఒక్కొక్క బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఓ )లను నియమించుకోవాలని తాండూరు పట్టణంతో పాటు అన్ని మండలాల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు శ్రీశైల్ రెడ్డి సూచించారు. రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేసి, ఆ వివరాలను సంబంధిత ఎమ్మార్వోలకు, ఈఆర్వోగా వ్యవహరించే ఆర్డీవోకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సిములు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి, పటేల్ ఉమాశంకర్, నరేందర్ గౌడ్, సిద్రాల శ్రీనివాస్, పాండురంగారెడ్డి, సలీం, రమేష్, మహిళ నాయకురాలు శకుంతల, చంద్రశేఖర రెడ్డి, రాములు, ఇర్ఫాన్, వీరయ్య, సంతోష్ గౌడ్, జావేద్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుక

**కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్ బాబు,తెల ంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఏరన్ పల్లి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయ కులు బుస చంద్రయ్య మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, సంఘ సంస్కర్త, క్రాంతి కారి “మహాత్మా జ్యోతిరావు పూలే” గారి జయంతి సందర్భంగా దేశ ంలో ఉన్న ప్రముఖులు, రాజకీయ నాయకులు, యువకులు, రైతులు, శ్రామికులు, మ హిళలు,విద్యార్థులు ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.అణగారిన వర్గా ల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి వల్లే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ కు దారులు వేసి,సమ్మిళిత భారత్ కు సామాజిక న్యాయం కు బా టలు వేసిన వారి కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ కే.దస్తప్ప, జూనియర్ కృష్ణంరాజు, సంగప్ప, సాయిలు, పకీరప్ప, అంజిలప్ప, రాఘవేందర్, వెంకటప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండలం దుద్చెర్ల గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి ని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు. మల్లారెడ్డి శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యతో చికిత్స పొందుతున్న మల్లారెడ్డి ని హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో మండల నాయకులతో కలిసి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, రైతు సంఘం మండల మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి,మండల నాయకులు రమణారెడ్డి నర్సింలు తదితరులు ఉన్నారు



# మైనర్ల ర్యాష్ డ్రైవింగ్

**భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు**

**పిల్లలను గాలికి వదిలేస్తున్న తల్లిదండ్రులు**

**రోడ్లపై వెళ్తున్న వాహనాలపై పోలీసులు నిఘా పెట్టాలంటున్న గ్రామస్తులు**



**బంట్వారం ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని విద్యార్థులు మైనర్లు బైకులను ఓవర్ స్పీడ్ తో నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు, దీంతో గ్రామ ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయవలసి వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు, రోడ్డుపై వెళ్తున్న ముసలి వాళ్లకి చిన్న పిల్లలకి ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు, తల్లిదండ్రులు పిల్లలకి బైకులు ఇచ్చి ప్రాణాలను కొనితెచ్చుకుంటున్నారు, ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే డా.. బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘల ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కేంద్రం లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది.మహనీయుల ఆశయాల ను ముందుకు తీసుకెల్లి వల్ల ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ పలువురు నాయకులు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్,ముదిరాజ్ సంఘాల నాయకులు బోయిని బాల్ రాజ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ ,మాజీ ఉప సర్పంచ్ బ్యాగరి నర్సింలు,చాకలి యాదయ్య,శ్రీకాంత్,పెంటయ్య ,పాపయ్య,శంకర్, గిరి, సిద్ధు,మైనారిటీ నాయకులు లడ్డు,షరీఫ్,రసీద్, మొగులయ్య, సోషల్ మీడియా చెందు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందచేసిన యాలాల మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన



**యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రం లో వివాహానికి మంగళసూత్రం,మెట్టెలు అందజేసిన యాలాల మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన. యలల గ్రామానికి చెందిన నక్కల నర్సమ్మ,జీవప్ప కూతురు స్వరూప వివాహం ఆదివారం జరుగుతుంది. స్వరూప వివాహానికి యాలాల మాజీ సర్పంచ్ ఆమెకు మంగళసూత్రం, మెట్టెలు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిద్రాల సిలోచన మాట్లాడుతూ... ఇది ఎన్నో సంవత్సరాలనుండి ఆనవాయితీగ వస్తుందని పేద వారి వివాహానికి సహాయం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.